GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 06-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఎత్తి ఎత్తిపోతల పోసిన విమర్శలు..



- కన్నెపల్లి పంప్ హౌస్‌ను పరిశీలించిన కేటీఆర్ బృందం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన కేటీఆర్
- పంప్ హౌస్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్
- సాగునీటి విషయంలో రాజకీయాలు తగవన్న వ్యాఖ్యలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్ హౌస్‌ను సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన కన్నెపల్లి పంప్ హౌస్‌ను నిలిపివేయడం వల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంప్ హౌస్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, గోదావరిలో సమృద్ధిగా నీరు ప్రవహిస్తున్నప్పటికీ రైతులకు అవసరమైన సమయంలో నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టకపోవడం దారుణమని విమర్శించారు.



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** "కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు? ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం గోదావరిలో ప్రవహిస్తున్న విలువైన నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని, అదే నీటిని రైతుల పొలాలకు అందించే అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. "నీరు సముద్రంలోకి వెళ్లిపోతుంటే కాంగ్రెస్ నాయకులు అంధకారంలో ఉన్నారా? రైతుల కష్టాలు వారికి కనిపించడం లేదా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టిందని, దాని ఫలితంగా

మిగతా 3లో

# నిరంతర ప్రక్రియగా కంటి వైద్య శిబిరాలు

- మునుగోడు నియోజకవర్గంలో ఒక్కరికి కూడా కంటి సమస్యలు ఉండొద్దు..
- ప్రతి మనిషికి కంటి సమస్యలు లేకుండా చేయించే బాధ్యత నాది..
- ఇప్పటివరకు 2325 మందికి ఆపరేషన్ చేయించా...
- మీకు నేనున్నా ధైర్యంగా వెళ్లి ఆపరేషన్ చేయించుకొని రండి..
- కంటి శస్త్ర చికిత్సకు ఎంపికైన వారికి ఆత్మీయ భరోసా..
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

7లో



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి వివేక్

భీమారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.100 కోట్లతో తాగునీటి పనులు..
రూ.99 కోట్లతో రహదారుల నిర్మాణం

అవాస్తవ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

8లో



# అల్కాపూర్ టౌన్‌షిప్‌లో హెర్‌స్పేస్ మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ పరిధిలోని నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్‌షిప్(రోడ్ నెంబర్ 24)లో నూతనంగా హెర్‌స్పేస్ ఉమెన్ హెల్స్ అండ్ ఫర్టీలిటీ కేర్ క్లీనిక్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం రాజేంంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, సంతానలేమి(ఫెర్టిలిటీ) సమస్యలకు మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రముఖ గైనకాలజిస్ట్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్టులు డాక్టర్ కె.మాధవీలత, డాక్టర్ ఉమామహేశ్వరి కాసిరెడ్డిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, అశోక్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

**ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి హక్కు**

**బి ఎల్ ఏ పొన్నాల నాగరాజు**

**కూకట్ పల్లి, జూలై 05 (క్రైమ్ మిర్రర్)** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బి ఎల్ ఏ, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఆస్బెస్టాస్ కాలనీ లో బూతులు 638 ఽ 639 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ మహబూబ్ పాఠశాల సమీపంలో బి ఎల్ ఏ పొన్నాల నాగరాజు, బి ఎల్ ఓ లు అంజలి, కనకదుర్గ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం పొన్నాల నాగరాజు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ



సద్వినియోగం చేసుకోవాలి” అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.



## దండు శంకరమ్మకి బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు

**ఆత్మకూరు(ఎం),జూలై05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దండు శంకరమ్మకి బియ్యం,మరియు డబ్బులు అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుండి పింఛన్ రాక కూరగాయలకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతూ మాతో తమ ఆవేదన చెప్పింది. మాకు తోచిన సహాయంగా డబ్బులు బియ్యం అందచేయడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ తొలి శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను సన్మానించిన పోరెడ్డి ధర్మారెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ తొలి శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం కిస్మత్‌పూర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధర్మరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి కేక్‌కట్ చేయించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, నవీన్, శ్రీశైలం, నగేష్, దుర్గేష్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు గౌతమ్ కట్టేల మండి, సాయితేజ, విజయ్, ఆకాష్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎత్తి (ఎత్తిపోతల) పోసిన విమర్శలు..!!

రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేటీఆర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని, ఇప్పుడు అదే ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డ ఆయన, "కాంగ్రెస్ నాయకులకు రైతులపై నిజంగా సోయి ఉంటే వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్‌ను ప్రారంభించి గోదావరి నీటిని ఎత్తిపోయాలి. రైతులకు సాగునీరు అందించి న్యాయం చేయాలి. లేకపోతే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పటికీ క్షమించరు" అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే పంప్ హౌస్‌ను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ రైతుల తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట వరంగల్, కరీంనగర్, నల్గొండ జిల్లాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)ఆదర్శ రజక సంఘం నూతన అధ్యక్షులుగా పైళ్ల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఆత్మకూరు(ఎం),జూలై05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆదర్శ రజక సంఘం యొక్క నూతన కమిటీని ఆదివారం రోజు రజక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షులుగా పైళ్ల ప్రశాంత్ ని, ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి నరేష్ ని, ఉపాధ్యక్షులుగా పోతుగంటి ఉప్పలయ్యని మరియు ఎలిమినేటి పుల్లయ్యని కోశాధికారిగా వెలిమకన్నె ప్రశాంత్ ని,సహాయ కార్యదర్శిగా వెలిమకన్నె స్వామిని,కార్యవర్గ సభ్యులుగా ఎలిమినేటి సత్తయ్యని, ఎలిమినేటి చంద్రయ్యని,బాసాని రాములుని, ఎలిమినేటి శీనుని,పైళ్ల రాములుని,ఎలిమినేటి సత్తయ్యని, నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు ఎలిమినేటి మురళి, వెలమకన్నె సత్యనారాయణ,వెలిమినేటి నరసింహ, వెలిమినేటి నగేష్, ఎలిమినేటి ఎలేందర్,భాసాని శంకరయ్య, యాదయ్య, శంకరయ్య, నరసయ్య, మహేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.



# దివంగత 'గంగారపు శ్రీనివాస్' కు ఘన నివాళి..!!

- దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- దివంగత శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన దివంగత గంగారపు శ్రీనివాస్ వారి దశదినకర్మ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండల నాయకులు హాజరై దివంగత శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మడక ప్రతాప్ రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ములకల శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు నాగుల అశోక్ రెడ్డి, ఆయిల సంధ్య, పిట్టల పావని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల మహేష్ రెడ్డి, దాసరి సాగర్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గంగారపు శ్రీనివాస్ అందరితో ఆప్యాయంగా మెలిగే వ్యక్తి అని, గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు కూడా తీరని లోటని అన్నారు. మంచి మనసుతో జీవించిన వ్యక్తులు శారీరకంగా దూరమైనా, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. దివంగత శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన నాయకులు, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే కుటుంబానికి అవసరమైన ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తారని హామీ ఇచ్చారు.

# సూరారంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ భరోసా..!!

- మృతుల కుటుంబాలకు పార్టీ తరపున భరోసా కల్పించిన నాయకులు
- బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు సూరారం గ్రామంలో ఇటీవల వరుసగా సంభవించిన విషాద ఘటనలతో బాధలో ఉన్న కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోల్కొండ రాజయ్య కుమారుడు మణికంఠ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో, సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. మణికంఠ అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిందని, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గంగారపు శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని కూడా నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వారు, ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ నాయకత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు, ఇతర సహాయాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ములకల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, చల్ల మహేష్, మాజీ సర్పంచ్ చల్ల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ములకల్ల రమేష్ రెడ్డి, తులసి మహేష్, బండం విశ్వాస్, చల్ల రవి, లేళ్ల సాంబంతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన

**- ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపూరశీ, జూలై 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ (సార్ ) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆదివారం మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణ తీరును, ఓటరు నమోదు, పేర్ల సవరణ, మార్పులు-చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని,ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరమళ్ళ కార్తిక్ గౌడ్, టంగుటూరి పద్మ, జిపిఓ బాలరాజ్, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) వీరమళ్ళ వరమ్మ, గ్రామ సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన వేళ బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**రామకృష్ణపూర్, జూలై 5 (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో రామకృష్ణాపూర్ నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఆదివారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. గోదావరి వరద నీటిని రిజర్వాయర్లకు మళ్లించి రైతులకు ఉపయోగపడేలా చేయాలనే ఉద్దేశంతోనే కేటీఆర్ కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటన చేపట్టారని తెలిపారు. అయితే, ఈ పర్యటనతో తమ ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ శ్రేణులను అక్రమంగా అడ్డుకుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు, ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కళ్లముందే వరద నీరు వృథాగా పోతున్నా, దాని నిర్వహణలో ప్రభుత్వం కనీస స్పష్టమైన కార్యాచరణ చూపలేకపోతోందని మండిపడ్డారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయికి వచ్చి ప్రాజెక్టులను పరిశీలించాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేకపోతే అహంకారానికి పోకుండా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావుల సలహాలు తీసుకుని రైతులకు సాగునీరందించాలని పేర్కొన్నారు. ముందస్తు అరెస్టులతో బీఆర్ఎస్ పోరాటాలను అణచివేయలేరని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, నాయకులు వంశీకృష్ణ, రేవెల్లి ఓదేలు, ఖాలీం, రామిడి, లక్ష్మీకాంత్, కరుణాకర్, శివమణి, కుమార్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు పంపారా?

**ఆత్మకూరు(ఎం), జూలై05/క్రైమ్ మిర్రర్:** ప్రజా ప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు పంపారా సమాజానికి ఆదర్శం ఎక్కడ మాటల్లో ఆదర్శాలు... చేతల్లో ప్రైవేటు పాఠాలు" -- నేటి మన విద్యా వ్యవస్థలో కనిపిస్తున్న చేదు నిజం ఇది. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో గెలిచి, ప్రభుత్వ అధికారిక పదవులను అనుభవిస్తున్న నాయకులు... తాము అధికారంలో ఉండి నడుపుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థపైనే తమకు నమ్మకం లేదన్నట్లు ప్రవర్తించడం విచారకరం. సొంత ప్రభుత్వంపై నమ్మకం లేదా? ?ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు బాగున్నాయని, నాణ్యమైన విద్య అందుతుందని బడ్జెట్ సమావేశాల్లో కోట్లాది రూపాయల కేటాయింపుల గురించి మాట్లాడే ప్రజా ప్రతినిధులు... తమ పిల్లల విషయానికి వచ్చేసరికి ప్రైవేట్ పాఠశాలల వైపే ఎందుకు మొగ్గు చూపుతున్నారు? తాము నిర్మిస్తున్న, పర్యవేక్షిస్తున్న వ్యవస్థలపైనే వీళ్లకు నమ్మకం లేదా అనే ప్రశ్న సామాన్య ప్రజల్లో తలెత్తడం సహజం. ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఎవరిది ఆచరించి చూపడమే నిజమైన నాయకత్వం. ?ఒక సామాన్యుడు తన పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటే, మొదట ఆ వ్యవస్థపై నమ్మకం కలగాలి. ఆ నమ్మకాన్ని కలిగించాల్సిన బాధ్యత పాలకులపైనే ఉంది. గ్రామ సర్పంచుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే, ఆ పాఠశాలల స్థాయి రాత్రికి రాత్రే మారిపోతుంది. ?పాలకుల పిల్లలు అక్కడ చదువుతుంటే, పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారనే దానిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ప్రైవేట్ పాఠశాలలకు పంపితే ఆదర్శం ఎలా అవుతారు? ?పేద, మధ్యతరగతి ప్రజలకు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత వర్గాలకూ, పాలకులకూ ప్రైవేట్ పాఠశాలలు అనే విభజన సమాజంలో విద్యా అసమానతలను మరింత పెంచుతుంది. ఒక ప్రజా ప్రతినిధి తన పిల్లలను కార్పొరేట్ స్కూళ్లకు పంపిస్తూ, సామాన్య ప్రజలను మాత్రం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లమని చెబితే అది ఎలా ఆదర్శం అవుతుంది? అది కేవలం ప్రచారానికే పరిమితమైన నినాదం అవుతుంది తప్ప, నిజమైన మార్పును తీసుకురాలేదు. వ్యవస్థ మారాలంటే ఏం జరగాలి? ?చట్టపరమైన నిబంధన ప్రభుత్వ జీతాలు, అధికారిక సదుపాయాలు పొందే ప్రతి ప్రజా ప్రతినిధి, ప్రభుత్వ ఉన్నతాధికారి తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలనే నిబంధన రావాలి. (బాధ్యతాయుత పర్యవేక్షణ పాలకుల పిల్లలు కూడా సామాన్యుల పిల్లలతో కలిసి ఒకే బెంచ్‌పై కూర్చుని చదివినప్పుడే... విద్యా వ్యవస్థలో నిజమైన సమానత్వం అంటున్న కాకళ్ళ నవీన్.



# ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 ం అడ్మిషన్లు

**ఇది ప్రభుత్వ విద్యా విధానాల విజయం**

**ఆత్మకూరు(ఎం), జూలై05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి 100 మందికి పైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని తెలియజేయడానికి చాలా గర్వంగా ఉంది...గతంలో ప్రభుత్వ పాఠశాలల వైపు ఎవరు ఋచూడని పరిస్థితి నుండి, ఈరోజు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పిస్తున్నారంటే అది రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా సంస్కరణలకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం సమయానికి అందిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాల కల్పనఖాన్ వల్ల పేద, మధ్యతరగతి ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది. ఈ రికార్డు స్థాయి అడ్మిషన్లకు కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి, జిల్లా యంత్రాంగానికి నా కృతజ్ఞతలు...అదే సమయంలో పిల్లల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటూ, నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బందికి నా ప్రత్యేక అభినందనలు. మీ కష్టమే ఈ విజయానికి మూలం. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడానికి ఎన్ఎస్యూఐ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేస్తున్నాను అని ఎన్ఎస్యూఐ ఆత్మకూరు (ఎం) పట్టణ అధ్యక్షుడు తెలిపారు.

# ఇల్లు గుల్ల చేసిన దొంగలు

**ఆత్మకూరు(ఎం, జూలై05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో కొలిపాక చశీద్ర శేఖర్ ఇంట్లో సుమారు 20తులాల వెండి వంట సామాగ్రి (గిన్నెలు)తో సహా ఇల్లు గుల్ల చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.





# శిల్పకళా వేదికలో అయతి మాగేష్ భరతనాట్య అరంగేట్రం.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** భరత అరంగం డాన్స్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య గురువు ప్రేమని తనన్ పర్యవేక్షణలో యువ నర్తకి అయతి మాగేష్ భరతనాట్య అరంగేట్రం హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో కన్నుల విందుగా సాగింది. అయతి మాగేష్ తన అరంగేట్ర ప్రదర్శనలో నవరసాలను అద్భుతంగా ఆవిష్కరించి, హావభావాలు, అభినయం, లయబద్ధమైన నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి నృత్యాభిమానులు, కళాప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై అయతి ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నృత్య గురువు ప్రేమని తనన్ మాట్లాడుతూ.. తమిళనాడులోని దేవాలయాల్లో ఆవిర్భవించిన భరతనాట్యం ప్రపంచంలోని అత్యంత ప్రాచీనమైన, సుందరమైన శాస్త్రీయ నృత్య కళారూపాల్లో ఒకటన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ణ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ , ప్రముఖ నృత్య గురువు డాక్టర్ స్మిత మాధవ్ తో పాటు పలువురు ప్రముఖులు, కళాకారులు, నృత్యాభిమానులు పాల్గొని అయతి మాగేష్ కు అభినందనలు తెలియజేశారు.



## శిల్పారామం లో అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కోలకతా నుండి విచ్చేసిన ఒడిసి కళాకారులూ శ్రీ సబార్నిక్ డే తన ప్రదర్శనలో మంగళాచరన్, హంసధ్వని పల్లవి, జయదేవ అభినయ, మోక్ష అంశాలను ప్రదర్శించి మెప్పించాడు. భరతనాట్య ప్రదర్శనలో శ్రీ సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందం భరతనాట్యం లో గణపతి కౌతం, సరస్వతి శబ్దం, నాతనం ఆదినార్, ఆనంద నాతనం ప్రకాశం, దేవి కీర్తనం, చంద్రమువలె, జావళి అంశాలను దివ్య నితిన్, భావన, హరిణి, హర్షిత, లక్ష్మి కార్తీక్, మౌనిక, యోహాన,ఉర్విజ, సౌమ్య, సోమా, రుచిత కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

## చిన్నారి నిహారిక జన్మదిన సందర్భంగా పేద విద్యార్థుల పాఠశాలలో అల్పాహార వితరణ



**ఎల్బీనగర్ జులై 5, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఒక పేద చిన్నారి నిహారిక జన్మదిన సందర్భంగా అనాథ విద్యార్థుల పాఠశాలలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం అల్పాహార వితరణ నిర్వహించారు. చిన్నారి నిహారికతో కేక్ కట్ చేయించి తోటి విద్యార్థులు మరియు కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

### అయ్యప్ప ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన ప్రారంభోత్సవం

**కోదాడ, జూలై 05(క్రైమ్ మిర్రర్ ) :** పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు లో ఆదివారం రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రోప్రైటర్ వేనేంపల్లి రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్‌ను మాజీ ఎమ్మెల్యే చందర్రావు, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు,పురుగు మందులు సరసమైన ధరలకు అందించాలని షాప్ నిర్వాహకులు వేనేంపల్లి రవికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, ముడియాల భరత్ రెడ్డి, ఫెర్టిలైజర్ డీలర్స్, ప్రజాప్రతినిధులు, రైతులు పలువురు పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో దళిత యువకులపై పోలీస్ దాష్టీకం: 'జై భీమ్' సీన్ రిపీట్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన పోలీస్ అధికారి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దళిత యువకులపై అమానుషంగా ప్రవర్తించారనే ఆరోపణలు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**అసలేం జరిగింది?**

మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక చిన్న వివాదానికి సంబంధించి విచారణ పేరిట దళిత యువకులను స్టేషన్‌కు పిలిపించారు. అయితే, బాధ్యతాయుతమైన విచారణకు బదులుగా, ఎస్సై ఏ. అనిల్ చట్ట పరిధులను దాటి బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సందర్భంగా ఎస్సై యువకులను తీవ్రంగా కొట్టడమే కాకుండా, కులం పేరుతో దూషించారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**దళిత సంఘాల నిరసన - డీఎస్పీకి ఫిర్యాదు**

ఈ ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. స్థానిక దళిత సంఘాల నాయకులు మెట్ పల్లి డీఎస్పీ రాములును కలిసి, ఘటనకు సంబంధించిన వివరాలను వివరిస్తూ



లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు.

**ముఖ్య డిమాండ్లు:**

బాధితులను వేధించి, కులం పేరుతో దూషించిన మల్లాపూర్ ఎస్సై ఏ. అనిల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎస్సైని తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలి. బాధితులకు పోలీసుల నుంచి ఎటువంటి ప్రాణహాని లేకుండా తగిన రక్షణ కల్పించాలి.

## శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం-క్రిష్ణగిరి పాదాల గుట్ట అభివృద్ధికి రూ.10,116 విరాళం అందించిన న్యాయవాది మేకల శ్రీనివాస్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సనాతన కాలం నాటి శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం, క్రిష్ణగిరి పాదాల గుట్ట అభివృద్ధి కోసం గుబ్బడి పత్తెపురం గ్రామానికి చెందిన న్యాయవాది మేకల శ్రీనివాస్ రూ. 10,116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఇటీవల జూన్ 29న పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శంకర్‌పల్లికి చెందిన కీ.శే. సాయిలు, పద్మమ్మల స్మారకార్థం వారి కుమారుడు, మరకత శివలింగ నామకరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్, కుమార్తె టీచర్ కళావతి ఆధ్వర్యంలో స్వామివారి పాదాల స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీశ్రీ యోగేష్ ప్రభూజీ సమక్షంలో న్యాయవాది మేకల శ్రీనివాస్ ఈ విరాళాన్ని ప్రకటించారు. ఆ ప్రకటన మేరకు జూలై 5న ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 10,116 విరాళాన్ని అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకర్త, మరకత శివలింగ నామకరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాన్ని అనుసరించి పుట్టిన ఊరును, కన్న తల్లిదండ్రులను మరువకుండా ఆలయ



అభివృద్ధికి ఆర్థిక సహాయం చేసిన న్యాయవాది మేకల శ్రీనివాస్ సేవాభావం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్. రామలక్ష్మయ్య, భూపతి రెడ్డి, ముదిరాజ్ జంగయ్య, ఆర్. రాజు, సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కోదాడ, జులై 05 ( క్రైమ్ మిర్రర్):** వాణి హాస్పిటల్ యాజమాన్యం తక్కువ ఫీజుతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వాణి హాస్పిటల్ లో చిన్నపిల్లల విభాగాం సేవలను వైద్యులు కంభంపాటి వంశీకృష్ణ నాగరపు ప్రణీత జాస్తి సుబ్బారావు లతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..దిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి వాణి హాస్పిటల్ ఎంతో ఉపయోగకరం అన్నారు. కోదాడ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనీ ముఖ్యంగా నిరుపేదలకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు వ్యాపార పరంగా కాకుండా సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు. వాణి హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కోదాడ ప్రాంతంలో ఉన్న ప్రజలు దూర ప్రాంతాలకు చిన్నపిల్లల వైద్యుల వద్దకు వెళ్లకుండా వాణి హాస్పిటల్ లోనే చూపించుకోవచ్చు అని తెలిపారు. దీనివలన సమయం డబ్బు ,ఆదాయం అవుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డాక్టర్ కంభంపాటి గురవయ్య విజయ వాణి, డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, పంది తిరుపతయ్య, కోదాడ పట్టణంలో ఉన్న హాస్పటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో ఓటరు జాబితా సవరణ

**- ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రజలకు స్వచ్ఛంద సేవలు**



గండిపేట(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయ అధికారుల ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలో సమగ్ర ఓటరు జాబితా సవరణ-2026 ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, అత్యంత పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించేందుకు బూత్ లెవల్ అధికారులు శ్రమిస్తున్నారు. అయితే విస్తృతమైన పరిధి, సాంకేతిక, క్షేత్రస్థాయి ఇబ్బందుల వల్ల అధికారులు ప్రతి ఒక్కరి దరికి వేగంగా చేరలేకపోతున్నారు. దీనివల్ల స్థానిక ప్రజల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల ఇబ్బందులను గమనించి, అధికారులకు సహాయంగా, ఓటర్లలో ఉన్న అసంతృప్తిని తొలగించడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. కౌన్సిల్ ప్రతినిధులు ఉడుతా భక్తిగా ప్రజల సేవార్థం ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో తమ వంతు సేవలను అందిస్తున్నారు. ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్ మహమ్మద్, అను కపూర్, దిలీప్ కక్కడ్ కలిసి స్థానిక కాలనీల్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటూ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తోచిన విధంగా సహాయం అందిస్తున్నారు. ప్రభుత్వ సిబ్బందితో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం కావడం వల్ల ఓటరు సవరణ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు కోరారు.

# మణికొండ గోల్డెన్ టెంపుల్ సమీపంలో ప్రమాదకర మ్యాన్‌హోల్.. తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు మాల్యాద్రి నాయుడు వినతి



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): నార్సింగి సర్కిల్ మణికొండ గోల్డెన్ టెంపుల్ సమీపంలో నెలలుగా ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్, దెబ్బతిన్న కాలువ, రోడ్ల దుస్థితి వంటి పౌర సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాల్యాద్రి నాయుడు జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోల్డెన్ టెంపుల్ సమీపంలోని మ్యాన్‌హోల్ మూత సుమారు ఆరు నెలలుగా దెబ్బతిన్నప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ప్రమాదంలో ప్రయాణిస్తున్నారని, ఎవరైనా ప్రమాద వశాత్తు అందులో పడితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదే ప్రాంతంలో రోడ్డు పక్కనున్న కాలువ పైభాగం కూడా దెబ్బతినడంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో కుంగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సంబంధిత ఏఈ అధికారికి పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. కాలనీలో రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని, చెట్ల కొమ్మలను నరికిన అనంతరం వాటిని తొలగించకుండా అక్కడే వదిలేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో కూడా ఇలాంటి నిర్లక్ష్యం కారణంగా ప్రాణనష్టం జరిగిన సంఘటనలను గుర్తు చేస్తూ, మరో దుర్ఘటన జరగకముందే జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి గోల్డెన్ టెంపుల్ సమీపంలోని మ్యాన్‌హోల్‌కు కొత్త మూత ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న కాలువను మరమ్మతు చేయాలని, రోడ్ల సమస్యలనుపరిష్కరించి చెత్త, చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ నాయకుడు మాల్యాద్రి నాయుడు డిమాండ్ చేశారు.

# కొత్వాల్‌గూడలో రోడ్డుపై కూలిన భారీ వృక్షం

**- రంగంలోకి దిగి చెట్టును తొలగించిన హైడ్రా సిబ్బంది**

**- చేతులు కలిపిన బీఆర్ఎస్ నాయకులు**





గండిపేట(క్రైం మిర్రర్): శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని కొత్వాల్‌గూడ డివిజన్ కొత్వాల్‌గూడ రోడ్డులో ఒక భారీ వృక్షం అకస్మాత్తుగా నేలకు ఒరిగింది. ప్రధాన రహదారిపై చెట్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ , హైడ్రా విపత్తు నిర్వహణ సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును తొలగించేందుకు హైడ్రా సిబ్బంది శ్రమిస్తున్న క్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగంలోకి దిగారు. కేవలం అధికారులపైనే భారం వేయకుండా.. సామాజిక బాధ్యతగా భావించి సిబ్బందితో పాటు కలిసి శ్రమదానం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోనమొల్ల శ్రీనివాస్, పరంధాములు, హరి, అశోక్, మరియు రమేష్ రాథోడ్ లు స్వయంగా పాల్గొని, చెట్టు కొమ్మలను పక్కకు తొలగించడంలో హైడ్రా సిబ్బందికి ఎంతగానో సహాయం అందించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా సౌకర్యం కోసం తక్షణమే స్పందించి సహాయం చేసిన బీఆర్ఎస్ నాయకులను, వేగంగా పనిచేసిన హైడ్రా సిబ్బందిని స్థానిక ప్రజలు, వాహనదారులు అభినందించారు. అందరి ఉమ్మడి కృషితో కొద్దిసేపట్లోనే చెట్టును పూర్తిగా తొలగించి, కొత్వాల్‌గూడ రహదారిలో రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించారు.



# ఘోర రోడ్డు ప్రమాదం



**నలుగురు మృతి**

చిట్యాల క్రైమ్ మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజాము న గారు ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు మృతుల్లో తల్లి కూతురు కుమారుడు ఉన్నారు కారులో ఉన్న మరో వ్యక్తి కూడా అక్కడికక్కడే మృతి చెందాదు కుటుంబం పెద్ద బి.వి.వి ప్రసాద్ బాబు తీవ్రగాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు ప్రస్తుతం అతని పరిస్థితి కూడా విషమంగా ఉంది ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కాకినాడకు చెందిన బీవివి ప్రసాద్ నాయుడు కుటుంబం కారులో కాకినాడ నుండి హైదరాబాదు వెళ్తున్నారు. వీరి కారులో ప్రవేట్ టూరిస్ట్ బస్సు బలంగా ఢీకొట్టడంతో విజయలక్ష్మి (వయసు 45), శ్రియ (వయసు 17 )ప్రభవ్ (వయసు 11) శ్రీకర్ ప్రసాద్ (వయస్సు 45) అక్కడికక్కడే మృతి చెందారు టూరిస్ట్ బస్సులో ఉన్న ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నలగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు కాగా ఘటన స్థలాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవర్ సందర్శించి రోడ్డు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించారు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన తెలిపారు



క్రైమ్ మిర్రర్





# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం నందు శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన బోదుల బండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జునకు శాలువా కప్పి అభినందించి న నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలం లో ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనుట జరిగింది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది బోదులబండ సర్పంచ్ కట్టికోల నాగార్జునని కొడాలి గోవిందరావుని నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేలకొండపల్లి లోకల్ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు గుండా బ్రహ్మం చిట్టెం శెట్టి వెంకటేష్ ఆత్కూరి గోవిందు మరియు వాస్తు ప్రవేట్ సర్వేయర్ జోగుపర్తి శ్రీనివాసరావు అభినందించడం జరిగింది

# మృతుడు ఎలగందుల మధుసుదన్ కుటుంబాన్ని పరామర్శించి5వేల ఆర్థిక సహాయం అందచేసిన బిఆర్ఎస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం),జూలై05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగి ఉబీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలగందుల మధుసూదన్ నిన్న రాత్రి గుండె పోటుతో అకస్మాత్తుగా మరణించారు.వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున పరామర్శించి 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు,కొరటికల్ మాజీ సర్పంచులు కోల సత్తయ్య గౌడ్, కోడిమాల యాదగిరి గౌడ్,పెండెం పురుషోత్తం,మరియు మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, వార్డు సభ్యులు చిన్నం యాదగిరి, చుంచు నాగరాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,సీనియర్ నాయకులు బెజ్జరబోయిన లక్ష్మణ్,పెద్దిరెడ్డి నారాయణరెడ్డి,సయ్యద్ బిక్కు, నాగుల ఏడుకొండలరావు, లగ్గాల సోమయ్య, పన్నాల ఎల్లారెడ్డి,ఎలిమినేటి గోపాల్, సుల్తాని సత్తయ్య,చామకూర వెంకటస్వామి,జిల్లపల్లి నర్సయ్య,ఎలగందుల రాఘవులు,ఎలగందులు దయాకర్,నాగుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర ప్రక్రియగా కంటి వైద్య శిబిరాలు





**చౌటుప్పల్,జులై 5, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించే బాధ్యత తనదని,నిరంతర ప్రక్రియగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ ప్రజలకు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో 15వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టామన్నారు.దాంట్లో భాగంగానే కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో 15వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండల,చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు కలిపి చౌటుప్పల్ లో నిర్వహించమన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 10,444 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2325 మందికి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 4557 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడులో నిర్వహించిన మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడులో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి కంటి ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రికి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించామన్నారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నామన్నారు. 15వ.విడత శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 208 కి పైగా ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణకు జామా మస్జిద్‌లో హెల్ప్‌డెస్క్

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మొయిజుద్దీన్ పిలుపు

**ఇందారం, జూలై 5 (క్రైమ్ మిర్రర్) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇందారం జామా మస్జిద్ ప్రాంగణంలో ఆదివారం హెల్ప్‌డెస్క్‌ను నిర్వహించారు.జామా మస్జిద్ అధ్యక్షుడు మహమ్మద్ మొయిజుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ఓటర్లకు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మహమ్మద్ మొయిజుద్దీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైతే కొత్త నమోదు, సవరణలు, మార్పులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.హెల్ప్‌డెస్క్‌లో ఓటర్లకు దరఖాస్తు ఫారాలు నింపడం, అవసరమైన పత్రాలపై మార్గదర్శకత్వం ఇవ్వడం, ఆన్‌లైన్ దరఖాస్తుల విషయంలో సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జామా మస్జిద్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అశ్వఖ్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సయ్యద్ అన్వర్ అలీ, మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఓలు, బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

**- కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్**

**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్ లో అవగాహన కార్యక్రమం, ఓటర్లకు ఇన్ఫర్మేషన్ ఫామ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అని, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమగ్ర సమాచారం సేకరించి ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి ఓటరికి అవగాహన కల్పిస్తూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నందున, అప్పటి ఓటర్ల వివరాలు, ప్రస్తుతం వారి ఓటు హక్కు ఎక్కడ నమోదై ఉందనే సమాచారాన్ని ప్రజలు బీఎల్ఓలు, బీఎల్ఏలకు అందించాలని కోరారు. తద్వారా సమగ్ర, పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించడంలో అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మృతి చెందిన వారి ఓట్లు , డూప్లికేషన్ ఓట్లు, షిఫ్టింగ్ ఓట్ల గుర్తింపులో ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా పూర్తి చేసే అవకాశం కల్పించడం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వచ్ఛందంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఆర్ఎస్ నాయకులు చురుకుగా పాల్గొంటూ బిఎల్వో లు, బిఎల్ఏలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఈ ఎస్ఐఆర్



కార్యక్రమంపై చైతన్య పరచాలి. ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడం ప్రజలతో పాటు బీఎల్ఓలు, బీఎల్ఏలపై ఉన్న అత్యంత బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి రెండు ఫారంలు ఇవ్వడం జరుగుతుంది వారు ఎలా నింపాలో తెలియక దాన్ని తప్పుగా నింపి బిఎల్ లో కి ఇవ్వడం జరుగుతుంది. అక్కడికి వచ్చిన తర్వాత ఫాము లు తప్పు నింపారని సమాచారం తెలియడంతో ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి అధికారులు స్పందించి ఈ ప్రక్రియను సక్రమంగా జరిగేటట్లు చూడాలని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ప్రతి ఓటర్ కు ఇన్ఫర్మేషన్ ఫారంలు అదేవిధంగా చూడాలి కొందరు బీఎల్ఓ లు తమ విధులు సక్రమముగా నిర్వహించడం లేదని, ఫోన్లు లిఫ్ట్ చేయటం లేదని పత్రాల పరిశీలన సరిగ్గా జరగటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బీఎల్ఓ లకు తగు సూచనలు చేయాలని, అదేవిధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న బీఎల్ఓలను సత్వరమే బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి శ్రీకాంత్ తో పాటు బీఎల్ఓ లు అనిత హేమలత గీత కనకవ్వ మాధవి జయప్రకాష్ నాగలక్ష్మి పారిజాత బీఎల్ఏ వెంకటరమణ గుప్త, కొంపల్లి జగదీష్, కిలరీ వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, ప్రసన్న, పద్మ, బొంబాయి రవి, సంతు, కురుమప్ప, సంతోష్, శివ, టీవీఎస్ శివ, ఓటర్లు చురుకుగా పాల్గొన్నారు

# సొంత నిధులతో ఆలయ నిర్మాణం..





**గండిపేట(క్రైం మిర్రర్):** నర్కుడ గ్రామంలోని మహాలక్ష్మి టౌన్షిప్‌లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ తన సొంత నిధులతో ఈ ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టిన గడ్డం శేఖర్ యాదవ్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, జల్పల్లి నరేందర్ మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు, మాజీ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్, ఉప సర్పంచ్ నీరటి మహేష్, గణేష్ గుప్తా, బుక్క వేణు గోపాల్ సంజయ్ యాదవ్ దూడల వెంకటేష్, చంద్రారెడ్డి, కొలను మహేందర్ రెడ్డి, నానవాలా కుమార్ యాదవ్, ఇస్త్రారీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గుర్రంపల్లి ప్రవీణ్ యాదవ్, పాశం శ్రీధర్, సర్పంచ్ లు కోటేష్ గౌడ్, లక్ష్మీ లింగం, రవి నాయక్, రాజు యాదవ్, ప్రభాకర్ గౌడ్, కుక్కల ఇందిరమ్మ, బాలు, రమేష్ యాదవ్, నీరటి కృష్ణ, శివాజీ, బూర్కుంట గోపాల్ సంజీవ గడ్డం మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య రాజు యాదవ్, నాగరాజు, విష్ణు , లక్ష్మణ్ రావు , నవీన్,



శ్రీకాంత్, గణేష్, రక్షిత్, మహేష్, జగదీష్ యాదవ్, సంజీవ్ పాండు, శ్రీనాథ్, వినోద్, సందీప్ తదితర నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి వివేక్

**మంచిర్యాల, జూలై 5 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు-భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం భీమారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.భీమారంలో మురుగు కాలువల పనులను ప్రారంభించడంతో పాటు 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సొంత స్థలం ఉన్నవారితో పాటు పెంకుటిళ్లలో నివసిస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.చెన్నూరు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.36 కోట్లతో 56 కిలోమీటర్ల రహదారులు, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.63 కోట్లతో మరిన్ని రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భీమారం మండలంలో 6 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మిస్తామని చెప్పారు. అమృత్-2.0 పథకం కింద రూ.100 కోట్లతో ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగునీరు అందించే పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ప్రభుత్వ వసతి గృహాల్లో భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో ఆందోళన సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందన్నారు. చెన్నూరు బైపాస్ రోడ్డును రూ.1.60 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మిస్తున్నామని, రూ.1.20 కోట్లతో నిర్మించే 20 దుకాణాలను పేద వ్యాపారులకు కేటాయిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో రూ.12 కోట్ల వ్యయంతో చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి చేపడుతున్నట్లు చెప్పారు. మైనారిటీ వసతి గృహంలో భోజనం విషయంలో జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని, తప్పుడు సమాచారం వ్యాప్తి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది 3 వేల మంది విద్యార్థులు కొత్తగా చేరారని, కొన్ని పాఠశాలల్లో 'నో అడ్మిషన్' బోర్డులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.అనంతరం చెన్నూరు మండలం కిష్టంపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు నిర్మించుకున్న నూతన గృహాన్ని మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. ఇప్పటికే మంజూరైన 3,500 ఇళ్లకు అదనంగా మరో 2,000 ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. అధికారులు అర్హులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.